వైఎస్ఆర్ కడప
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 20 మే 2026



## బక్రీద్ సందర్భంగా శాంతి సమావేశం

**ప్రొద్దుటూరు క్రైం, మే 19, ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు ఏఎస్పీ విబూకృష్ణ పర్యవేక్షణలో ప్రొద్దుటూరు 1వ పట్టణ పరిధిలోని ముస్లిం పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అన్ని మసీదులలో కచ్చితంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. అనుమతులు ఉన్న వధ శాలల్లో మాత్రమే జంతుబలులు చేయాలని జంతువులను రవాణా చేసే వారికి, అమ్మేవారికి, వ్యాపారం చేసే వారికి అనుమతులు తప్పనిసరి అన్నారు. మతపరమైన ర్యాలీలకు ముందస్తు పోలీసు అనుమతి తప్పని సరి అన్నారు. అనుమతులకై సంబంధిత వైద్యాధికారి అనుమతి ఉండాలన్నారు. పుకార్లునమ్మరాదని అలాగే వ్యాప్తి చేయరాదన్నారు.



## చౌక దుకాణపు డీలర్ల నెలవారి సమావేశం

**సుండుపల్లి, మే 19, ప్రభాతవార్త:**



తాసిల్దార్ కార్యాలయంలో 19వ తేదీ మంగళవారము మండలంలోని అందరూ చౌక దుకాణం డీలర్లకు నెలవారి సమావేశమును మండల తాసిల్దార్ లక్ష్మమ్మ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అందరు డీలర్లు మీకు ఇచ్చినటువంటి ఈ కేవైసీ పెండింగ్ లిస్టు ప్రకారము ఈ కేవైసీ చేయించాలని తెలియజేశారు. డిప్యూటీ తాసిల్దార్ వినీత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కార్డుదారులు కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరుకులు పంపిణీ చేయాలని అలాగే ఎండలు ఎక్కువగా ఉన్నందు షాపు దగ్గర త్రాగు నీరు ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జ్యోతిర్మయి అన్నమయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అఫ్జల్ మండలంలోని డీలర్లు పాల్గొన్నారు.

### రీసర్వే ప్రక్రియను అత్యంత

# పారదర్శకంగా, వివాదరహితంగా పూర్తి చేయాలి

### రీసర్వే రివైజ్డ్ ఎస్ఓపి మరియు రీసర్వే ఆన్‌లైన్ మాడ్యూల్స్ పై ఒక్కరోజు ప్రత్యేక వర్క్‌షాప్





**కడప, మే 19 ప్రభాతవార్త :**

ప్రతి భూమికి స్పష్టమైన హక్కులు కల్పించేలా భూ రీసర్వే కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, ఖచ్చితత్వంతో, వివాదరహితంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సభాభవన్‌లో జిల్లాలోని తహశీల్దార్లు, సర్వేయర్లు, మండల సర్వేయర్లు, డిప్యూటీ తహశీల్దార్లు, విఆర్వోలు, సంబంధిత రెవెన్యూ అధికారులతో రీసర్వే రివైజ్డ్ SOP మరియు రీసర్వే ఆన్‌లైన్ మాడ్యూల్స్" పై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్, కడప మున్సిపల్ కమిషనర్ హెచ్.ఎస్. భావన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమంలో భూ రికార్డుల శుద్ధి, గ్రామ సరిహద్దుల నిర్ధారణ, ప్రభుత్వ భూముల రక్షణ, గ్రౌండ్ ట్రూతింగ్, ల్యాండ్ పార్సెల్ మ్యాపింగ్, వివాదాల పరిష్కారం వంటి ప్రతి దశలో అధికారులు ఎస్ఓపి ప్రకారం కచ్చితంగా పనిచేయాలని సూచించారు. రీసర్వే ప్రారంభానికి ముందు గ్రామ సభలు నిర్వహించి రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని, షెడ్యూల్, విధానాలు, ప్రయోజనాలు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో రైతులతో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి సమాచారం నిరంతరం అందించాలని సూచించారు. వెబ్‌ల్యాండ్, ఆర్ఎస్ఆర్, ఎఫ్ఎంబీ, రెవెన్యూ రికార్డులను సమన్వయం చేసి వ్యత్యాసాలను వెంటనే సరిచేయాలని తెలిపారు. వారసత్వ మార్పులు, జీరో ఎక్స్‌టెంట్ ఖాతాలు, యాజమాన్యం లేని భూములు, ప్రభుత్వ భూములు, అసైన్‌మెంట్ భూముల వివరాలను ప్రత్యేకంగా పరిశీలించాలని చెప్పారు. గ్రౌండ్ ట్రూతింగ్ సమయంలో రైతుల సమక్షంలోనే భూముల హద్దులు గుర్తించి ORI, GNSS రోవర్ టెక్నాలజీ ద్వారా జియోకోడ్ డేటా సేకరించాలని ఆదేశించారు. భూమి యజమానుల హాజరు, E-KYC ప్రక్రియలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ భూముల రక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ఆక్రమణలకు అవకాశం లేకుండా స్పష్టమైన సరిహద్దులు ఏర్పాటు చేయాలని తెలిపారు. వ్యవసాయ, నివాస, ప్రభుత్వ, గ్రామకంఠం భూములను వేర్వేరుగా గుర్తించి సరైన ల్యాండ్ పార్సెల్స్‌గా నమోదు చేయాలని సూచించారు. ల్యాండ్ పార్సెల్ కేటాయింపులో పొరపాట్లు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఒక ల్యాండ్ పార్సెల్‌కు ఒకే ల్యాండ్ నేచర్, ఒకే ల్యాండ్ క్లాసిఫికేషన్ ఉండేలా నమోదు చేయాలని స్పష్టం చేశారు. డమ్మీ ల్యాండ్ పార్సెల్స్ సృష్టించరాదని హెచ్చరించారు. రీసర్వే ఆన్‌లైన్ మాడ్యూల్స్ వినియోగంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. వెబ్‌ల్యాండ్ డేటా పోర్టింగ్ నుంచి డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్ ఆమోదం వరకు ప్రతి దశను ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. భూవివాదాలు తలెత్తిన సందర్భాల్లో చట్టపరమైన విధానాల ప్రకారం విచారణలు నిర్వహించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అప్పీలు వచ్చినట్లయితే నిర్ణీత గడువులో విచారణ పూర్తి చేసి ఉత్తర్వులు ఇవ్వాలని సూచించారు. ప్రతి భూమికి స్పష్టమైన హక్కులు కల్పించేలా అధికారులు పనిచేయాలని ఆయన సూచించారు. జేసీ డా. నిధీ మీనా మాట్లాడుతూ ప్రతి దశలో నాణ్యత తనిఖీలు తప్పనిసరిగా నిర్వహించాలని, ఫీల్డ్ స్థాయిలో అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టాలని తెలిపారు. రీసర్వే పూర్తయ్యాక శాశ్వత డిజిటల్ భూ రికార్డులు రూపొందించబడతాయని, ప్రతి భూమికి ప్రత్యేక యూనిక్ ల్యాండ్ పార్సెల్ ఐడి కేటాయించబడుతుందని చెప్పారు. రీసర్వే ద్వారా భూ వివాదాలు తగ్గడంతో పాటు రైతులకు స్పష్టమైన యాజమాన్య హక్కులు, పారదర్శక రికార్డులు, భవిష్యత్ లావాదేవీల్లో సౌలభ్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జునుడు, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు మురళి, శిరీష, చంద్ర మోహన్, చిన్నయ్య, ఇతర ఎస్డీసీలు, లాండ్స్ సర్వే ఎడి వేణుగోపాల్ రెడ్డి, తహాశీల్దార్లు, డిప్యూటీ తహాశీల్దార్లు, సర్వేయర్లు, విఆర్వోలు పాల్గొన్నారు.

## కత్తితో దాడి చేసిన వ్యక్తికి రిమాండ్

**ముద్దనూరు, మే 19 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఉప్పులూరు గ్రామంలో ఆదివారం గ్రామానికి చెందిన పాలగిరి బాల వీరయ్య, అదే గ్రామానికి చెందిన లక్ష్మీనరసయ్య కత్తితో దాడి చేసి అత్యాయత్నానికి పాల్పడగా బాల వీరయ్యకు గాయాలయ్యి వైద్యశాలలో చికిత్స పొందుతున్న విషయం విధితమే. బాధితుని కుమారుడు వినోద్ ఫిర్యా దు మేరకు సిఐ నగేష్ బాబు కేసు నమోదు చేసి ఘటన జరిగిన వెనువెంటనే స్పందించి అతి తొందరలోనే ఘటనకు పాల్పడిన లక్ష్మీ నరసయ్యను మంగ ళవారం జమ్మలమడుగు జాతీయ రహదారిలోని శివాలయం సమీపంలో సిఐ, తోటి సిబ్బంది అదుపులోకి తీసుకొని జమ్మలమడుగు న్యాయస్థానం ఎదుట హా జరుపరచగా జడ్జి విచారించి ముద్దాయికి రిమాండ్ విధించినట్లు సీఐ వివరిం చారు. గ్రామాలలో ప్రజలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని ఏ వైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే స్థానిక పోలీసులను ఆశ్రయించి ప్రశాం తంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఇలాంటి అసాంఘిక ఘటనలకు పాల్పడితే అటువంటి వారిని ఉపేక్షించేది లేదని ఘాటుగా హెచ్చరించారు.

### వేసవి శిక్షణ శిబిరాలను

# సద్వినియోగం చేసుకోవాలి..

**కడప కార్పొరేషన్ మే 19 ప్రభాతవార్త:**

గ్రంథాలయాలకు పిల్లలను వేసవి శిక్షణ శిబిరపు శిబిరంలో ఉదయం 8 గంటల నుంచి 11 గం.ల వరకు విద్యార్థులను పంపవలసిందిగా డిప్యూటీ లైబ్రేరియన్ ఎలిసెట్టి పవన్ కుమార్ తల్లిదండ్రులని అభ్యర్థించారు. వేసవి శిక్షణ శిబిరాలను సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు. మంగళవారం కడప జిల్లా కేంద్రలయంలో వేసవి శిక్షణ తరగతులు పురస్కరించుకొని పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ డ్రాయింగ్, రూబిక్స్ క్యూబ్, కథలు బోధించారు. రిటైర్డ్ పిజి టీచర్ డాక్టర్ ఎం.నాగేంద్ర ప్రసాద్ విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్ బోధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాల అధికారి జి రాజ్ కుమార్, కే సుబ్బమ్మ సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళల భద్రత మన అందరి బాధ్యత





**యర్రగుంట్ల మే 19, ప్రభాతవార్త:**

యర్రగుంట్లలోని ముద్దనూరు రోడ్డులో గల జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో మంగళవారం తహశీల్దార్ అమరేశ్వరి, సీఐ విశ్వనాథరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేష ఫణి ఆధ్వర్యంలో మహిళా భద్రత మన అందరి బాధ్యత అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ జి అమరేశ్వరి మాట్లాడుతూ బాలికలకు మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాలను రక్షణ యాప్‌లను అందుబాటులోకి తీసుకొచ్చిందని ఆపద సమయంలో వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు సీఐ విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ గృహింస లైంగిక వేధింపులు ఆస్తి హక్కుల పై మహిళలకు పూర్తి అవగాహన కల్పించేందుకు సమస్య వస్తే తక్షణ పరిష్కారం పొందే మార్గాలను అవగాహన కలిగి ఉండాలన్నారు. మున్సిపల్ కమిషనర్.శేషఫణి. మాట్లాడుతూ మహిళలు రాత్రివేళ ఒంటరిగా ప్రయాణించేటప్పుడు ఆపద సమయాలలో తమను తాము కాపాడుకునేందుకు ధైర్యంగా ముందడుగు వేయాలన్నారు. మహిళా చట్టాలు, అత్యవసర సమయాల్లో వినియోగించవలసిన సేవలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగ మురళి, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

### రీ సర్వేలో

# రైతులు పాల్గొనాలి

**దువ్వూరు, మే 19, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరు రెవెన్యూ గ్రామంలోను అలాగే దాసరి పల్లె గ్రామంలో ప్రస్తుతం రీ సర్వే జరుగుతుందని, రీ సర్వే జరిగే భూముల వద్దకు సంబంధిత రైతులు తప్పనిసరిగా వచ్చి తమ భూములు కొలతలు వేయించుకోవాలని మండల తహసిల్దార్ సంజీవరెడ్డి అన్నారు. దువ్వూరు రెవెన్యూ గ్రామ పొలంలో రెండు రీ సర్వే బృందాలు ఉన్నాయని, అలాగే దాసరి పల్లెలో ఒక సర్వే బృందం తిరుగుతుందని వారు చెప్పిన ప్రకారం ఆయా ప్రాంతాల రైతులు సర్వే నెంబర్ల వారీగా హాజరై భూముల వద్ద ఉండి కొలతలు వేసుకోవాలని పేర్కొన్నారు. ఏవైనా పొరపాట్లు ఉంటే అక్కడే సరి చేసుకోవాలని తెలిపారు.

### సీఎం దృష్టికి

## స్వర్ణకారుల సమస్యలను తీసుకెళ్తా

4వ పేజీలో

### అక్రమ మద్యం విక్రయాలపై

## పోలీసుల దాడి - నిందితుడు అరెస్ట్



**బద్వేలు, మే 19, ప్రభాత వార్త**

బద్వేల్ పట్టణంలోని మహబూబ్ నగర్ ప్రాంతంలో అక్రమంగా మద్యం నిల్వ ఉంచి అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యక్తిని బద్వేల్ అర్బన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల మేరకు, బద్వేల్ యూ/జీ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహబూబ్ నగర్ కాలనీలో అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం ఉదయం పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన షేక్ మహమ్మద్ హుస్సేన్ అలియాస్ కాట్రాజ్ (38)ను పోలీసులు అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, అతని వద్ద నుంచి 180 ఎంఎల్ సామర్థ్యం గల షాట్ విస్కీకి చెందిన 61 మద్యం బాటిళ్లు లభించాయి. విచారణలో ఎటువంటి చట్టబద్ధమైన అనుమతులు లేకుండా వైన్ షాపుల నుంచి మద్యం కొనుగోలు చేసి, ఇంటి వద్ద నిల్వ ఉంచుకుని అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు సి ఐ రామకృష్ణ తెలిపారు. స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్ల విలువ సుమారు రూ.6,039గా ఉందని పేర్కొన్నారు. ఈ ఘటనపై బద్వేలు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్ట్ చేసి బద్వేల్ కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు తెలిపారు.

## వైవియూ పరీక్షల్లో 19 మంది డిబార్

**వైవీయూ, మే 19, ప్రభాతవార్త:**

యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న పరీక్షల్లో మంగళవారం జిల్లా వ్యాప్తంగా 19 మంది విద్యార్థులు డిబార్ అయినట్లు వైవియూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె ఎస్ వి కృష్ణారావు తెలిపారు. వైయస్సార్ కడప జిల్లా, అన్నమయ్య జిల్లాల్లో విశ్వవిద్యాలయ స్క్వాడ్ సభ్యులు పరీక్ష కేంద్రాలను విస్తృతంగా తనిఖీ చేశారని చెప్పారు. ప్రతి కేంద్రంలో అబ్జర్వర్లు పరీక్షలను పరిశీలిస్తున్నారన్నారు. పరీక్షల్లో ఏ చిన్న పొరపాటుకు తావివ్వకుండా కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు.

## ప్రీస్కూల్ సంసిద్ధత ఉత్సవం



**సిద్ధవటం మే 19 ప్రభాతవార్త**

సిద్ధవటం మండలం భాకరాపేట సెక్టార్ పార్వతీపురం అంగన్వాడీ సెంటర్ నందు మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు ప్రీస్కూల్ సంసిద్ధత ఉత్సవం నిర్వహించడం జరిగింది. ప్రీస్కూల్ పిల్లలకు నిర్వహించే కార్యక్రమాలు త్రీ ప్లస్ ఫోర్ ప్లస్ పిల్లలకు ఈ సంవత్సరం మొత్తం చెప్పిన సిలబస్ సంబంధించి టెస్ట్ నిర్వహించడం జరిగింది ఇదంతా తల్లుల సమక్షంలోనే నిర్వహించడం జరిగిందని ఐసిడిఎస్ సిడిపిఓ ఎన్ శోభారాణి తెలిపారు. శారీరక, మేధా, భాష ,గణిత ,సాంఘిక అభివృద్ధిలో సంసిద్ధత టెస్ట్ నిర్వహించడం జరిగిందని ఆమె అన్నారు. చివరలో రిపోర్ట్ కార్డు తల్లులకు ఇచ్చి, పిల్లలు వారి స్థాయిలో సాధించిన ప్రగతిని వివరించడం జరుగుతుందని అన్నారు పిల్లలకు తల్లులు ఇంటి దగ్గరే వస్తువులతో ఎలాంటి కృత్యాలు నిర్వహించాలో సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిసి ప్రథం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ స్వరూపారాణి, సూపర్వైజర్లు వరలక్ష్మిదేవి,, సుగుణ శ్రీవిద్య అంగన్వాడీ కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

## జీలుగ విత్తనాలు పంపిణీ

**పెండ్లిమర్రి, మే 19, ప్రభాతవార్త:**

ఖరీఫ్ 2026 సీజన్‌లో పెండ్లిమర్రి మండలానికి సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన 50 క్వింటాళ్ల జీలుగలను రైతులకు పంపిణీ చేయడం జరిగిందని మండల వ్యవసాయాధికారి బి.అరవింద్ నాయక్ తెలిపారు. ఈ జీలుగ విత్తనాలు రైతులు తమ పొలాల్లో ముందస్తుగా విత్తనాలు సాగు చేసి దాన్ని భూమిలోకి కలియదున్నడం ద్వారా మొక్కకు నత్రజని మరియు ఇతర పోషకాలు అందుతాయని భూమి సారవంతమై మొక్కకు అవసరమైన బ్యాక్టీరియా మరియు ఫంగస్ అభివృద్ధి అయ్యేందుకు ఈ విత్తనాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు.

కావునా రైతులు సమీప రైతు సేవా కేంద్రాల్లో సహాయకుని ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని ఈ పచ్చిరొట్టె విత్తనాలు అయిన జీలుగలు, జనుములు పొదవచ్చున్నారు. పాసుపుస్తకం, ఆధార్, సెల్‌ఫోన్ తీసుకెళ్లాలన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఏఈవో గంగాధర్, వీహెచ్‌ఏ సురేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం

**పెండ్లిమర్రి, మే 19, ప్రభాతవార్త:**

పెండ్లిమర్రి మండలం గుర్రాల చింతలపల్లి అంగన్‌వాడీ సెంటర్ నందు కిశోర వికాసం వేసవి సెలవుల కార్యక్రమానికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీడీపీవో శాంతమ్మ మాట్లాడుతూ పోక్సో చట్టం గురించి చైల్డ్ మ్యారేజెస్ గురించి తరువాత డీవీ యాక్ట్ గురించి ఆర్‌టీఈ 1098 వీటన్నిటిపైన సీడీపీవో కిశోర బాలికలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏసీడీఎస్ సూపర్‌వైజర్లు జీఎంఎస్‌కే, ఏఎన్‌ఎం, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.



# వేసవిలో జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యంగా ఉండొచ్చు





**బద్వేలు అర్బన్, మే 19, ప్రభాతవార్త**

వేసవి కాలంలో తగిన జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్య సమస్యలను దూరం చేసుకుని ఆనందంగా గడపవచ్చని డిప్యూటీ సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ తెలిపారు. మంగళవారం బద్వేల్ మండలంలోని బయనపల్లె గ్రామంలో వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి లార్వా, జ్వరం, డయేరియా కేసులపై పరిశీలనలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు వేసవిలో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అలాగే గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రహ్మాజీ మాట్లాడుతూ రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఉదయం 10 గంటలలోపు, సాయంత్రం 5 గంటల తర్వాత మాత్రమే బయట పనులు చూసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, తెల్లని నూలు దుస్తులు, చలువ అద్దాలు ఉపయోగించాలని తెలిపారు. మజ్జిగ, కొబ్బరి నీరు, పండ్ల రసాలు వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవడంతో పాటు తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలని సూచించారు. కుండలో నిల్వ చేసిన చల్లని నీటిని తాగడం ఆరోగ్యానికి మంచిదన్నారు. సర్వే సందర్భంగా లార్వా ఉన్న నీటిని తొలగించి పారిశుధ్య చర్యలు చేపట్టినట్లు తెలిపారు. డయేరియా వంటి సమస్యలు తలెత్తినప్పుడు ఉపయోగించేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను ప్రజలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మురికి కాలువల వద్ద ప్రత్యేకంగా శుభ్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, 104 సేవలు మరియు విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వీరబల్లె పీహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్‌ఓ డాక్టర్ నాగరాజు



**రాయచోటి టౌన్,మే 19, ప్రభాతవార్త:**
వీరబల్లె మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నిమంగళ వారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఆయనతో పాటు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆరిపుల్ల సూపర్ వైజర్ రాఘవ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ వో డాక్టర్ కె. నాగరాజు ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. ప్రస్తుతం ఆసుపత్రిలో జరుగుతున్న పలు ఆరోగ్య కార్యక్రమాలు వ్యాక్సినేషన్, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. వైద్య సిబ్బందికి కీలక సూచనలు, సలహాలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్ధవంతంగా తీసుకెళ్లాలని డిఎంహెచ్‌ఓ సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడంలో సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని, విధుల్లో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. ఆన్ గోయింగ్ ప్రోగ్రామ్స్ మరింత విజయవంతం కావడానికి అధికారులకు, సిబ్బందికి పలు కీలక సలహాలు, సూచనలు అందజేశారు.

## పారిశుద్ధ్యం పై ఐవిఆర్ కాల్లో ప్రజలు

### ఒకటి నొక్కేలా పనిచేయండి: డిపిఓ రాధమ్మ



**తంబళ్లపల్లె మే 19 ప్రభాతవార్త :**
గ్రామాలలో పారిశుద్ధ్యం పై ప్రజలు ఒకటి నొక్కేలా కార్యదర్శులు గ్రీన్ అంబాసిడర్లు వద్ద పని చేయించాలని డిపిఓ రాధమ్మ సూచించారు. మంగళ వారం ఆమె మండలంలోని రెడ్డికోట పంచాయితీలో పారిశుద్ధం పై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అప్పటికే కార్యదర్శి చంద్రకళ గ్రామంలోని గ్రీన్ అంబాసిడర్ల ద్వారా చెత్త సేకరణ కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి తోపాటు గ్రీన్ అంబాసిడర్లను అభినందించారు. గ్రామాలలో పారిశుద్ధం పై దృష్టి సారించి స్వచ్ఛ ఆంధ్ర సాధనకు సహకరించాలన్నారు. సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించి ఎరువు తయారీ చేపట్టాలన్నారు. పంచాయతీలో స్వచ్ఛ రథం పై అవగాహన పెంచి పనికిరాని వస్తువులను అప్పగించి అందుకు తగ్గ ఇంటి సరుకులు తీసుకునేలా చూడాలన్నారు. అనంతరం రెడ్డి కోట డంపింగ్ యార్డ్ ను పరిశీలించి తడి పొడి చెత్తను వేరు చేసి ఎరువు తయారీ చేపట్టాలని ఆదేశించారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి ప్రభుత్వ లక్ష్యాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలని సూచించారు. ఆమె వెంట ఎంపీడీవో యం వి ప్రసాద్, కార్యదర్శి చంద్రకళ, గ్రీన్ అంబాసిడర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## కిశోర బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి: సూపర్వైజర్ రమణమ్మ



**తంబళ్లపల్లె మే 19 ప్రభాతవార్త**
కిషోర్ బాలికలు తమ రక్షణ కోసం చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణమ్మ సూచించారు. మంగళవారం మండలంలోని గోపి దిన్నె పంచాయతీ ఉప్పులూరు వాండ్లపల్లె అంగన్వాడిలో కిషోర్ వికాసం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు చదువు పట్ల శ్రద్ధ చూపి ఉన్నత స్థాయికి ఎదగడానికి కృషి చేయాలన్నారు. బాలికలు చదివి ఉన్నత స్థాయికి చేరిన మహిళలను ఉదాహరణగా వివరించారు. బాలికల నడవడిక పై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని వారు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి సహకరించాలన్నారు.ఈ సందర్భంగా డిపి సిడబ్ల్యు షకీలా మాట్లాడుతూ పోప్ షోకేస్ కుర్చీ పై బాలికలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. చట్టాల వల్ల లైంగిక వేధింపులు, అత్యాచారాలు జరిగిన వెంటనే వారిపై కఠిన శిక్షలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, కిశోర బాలికలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు


గిరిజనులకు వైద్య పరీక్ష నిర్వహిస్తున్న డాక్టర్ జవాన్ బేగ్

**లక్కిరెడ్డిపల్లి, మే 19, ప్రభాతవార్త:**
గిరిజనలు సంక్షేమ అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జల్ భాగిదారి సబ్సే దూర్ సబ్సే పహలే కార్యక్రమం ప్రవేశపెట్టిందని ఈవో పీఆర్డి ఉషారాణి పేర్కొన్నారు మంగళవారం బి ఎర్రగుడి పంచాయతీలోని చెంచర్ల పల్లెలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రిజ్వాన్ బేగ్ గిరిజనులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా నీతి అభియోగ్ ఆర్య సంఘటనరామిరెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలు మేరకు గిరిజనుల ప్రాంతాలలో ఈనెల 18 నుంచి 25వ తేదీ వరకు కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు గిరిజన ప్రాంతాలలో తాగునీరు సమస్య విద్య వైద్యం అన్ని సదుపాయాలు కల్పించడం కోసమే ప్రభుత్వ అన్ని ఏర్పాటు చేసిందన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నాగేంద్ర ప్రసాద్ బాబు, సిహెచ్ రవీంద్ర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యం క్షీణించి యువకుడు మృతి

**వీరపునాయుని పల్లి మే 19, ప్రభాతవార్త :**
మండలంలోని తాడిమాకులపల్లి గ్రామంలో వీరపునాయ్నిపల్లి గ్రామానికి చెందిన సరే పవన్ కుమార్ రెడ్డి(40) మృతి చెందాడు. వివరాల లోకి వెళితే గత 15 రోజుల క్రితం తాటిమాకులపల్లి గ్రామంలో కరెంట్ ఫోలు పైకి ఎక్కించి విద్యుత్ వైర్లను రిపేరు చేస్తుండగా కరెంటు రావడంతో పైనుంచి కింద పడ్డాడు చికిత్స నిమిత్తం వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి అటు నుంచి కడప రిమ్స్‌కు తరలించారు. మెరుగైన వైద్యం కోసం కడపలోని ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స చేయించారు. ఏమాత్రం ఆరోగ్యంమెరుగు కాకపోవడంతో కర్నూల్‌లోనే ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడి నుంచి హైదరాబాద్కు తీసుకువెళ్లగా ఆరోగ్యం క్షీణించి మృతి చెందినట్లు మృతుని సోదరుడు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో కార్మిక ఉద్యమం

### సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

**మదనపల్లె మే 19 ప్రభాతవార్త**
స్వాతంత్ర సమరయోధుడు, భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, పీడిత ప్రజల వేగుచుక్క, కమ్యూనిస్టు గాంధీ, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో జిల్లాలో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ పేదల పక్షపాతి, కార్మిక, కర్షక ఉద్యమ నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. సమాజం పట్ల అతనికి ఉన్న ప్రేమ వర్ణించలేనిదని, పిల్లలు పుడితే స్వార్థం ఏర్పడుతుందని కుటుంబ నియంత్రణ చేసుకొని సమాజం కోసం చివరి శ్వాస వరకు పోరాడిన మహనీయులని వివరించారు. అగ్రవర్ణాలలో పుట్టినా పేరు చివరన రెడ్డి అనే పదాన్ని తొలగించుకొని కుల మతాలకతీతంగా, సమ సమాజ స్థాపనకు కృషి చేశారన్నారు. ఆనాటి కాలంలోనే సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారని, కిరాణం కొట్టు పెట్టి లాభాలు లేకుండా పేద ప్రజలకు సరుకులు అందించారని, పార్లమెంటుకు సైతం సైకిల్ మీద వెళుతూ తన నిరాడంబరతను చాటుకున్న మహనీయులనితెలిపారు. కుటుంబం నుండి తనకు సంక్రమించిన ఆస్తిని సైతం పేదలకు పంచిన గొప్ప వ్యక్తి సుందరయ్య అని కొనియాడారు. కూలి సంఘాలను ఏర్పాటు చేసి, కనీస వేతనాల కోసం, రైతులకు గిట్టుబాటు ధర కోసం పోరాడారని, వీర తెలంగాణ సాయుధ పోరాటంలో అనేకమంది పేదలను ఏకం చేసి, పోరాడిన వీరుడని గుర్తు చేశారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ కుల వ్యవస్థను అంటరానితనాన్ని, అసమానతలను చిన్నతనంలోనే ఎదిరించాడన్నారు. కుల వివక్షతకు, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. నిత్యం ప్రజల కోసమే పరితపించిన గొప్ప మానవతావాది అని, దండాలు పెట్టే చేతులతో జెండాలు పట్టించి చెప్పు



కింది బతుకులను నిప్పులా మండించిన ధీరుడు అన్నారు. ఎదురించడం తెలియని పీడితులకు పిడికిళ్ళు బిగించడం నేర్పాడన్నారు. మట్టి మనుషుల నుండి మహనీయులను తయారు చేశాడన్నారు. దేశానికి మతతత్వ రాజకీయాలు చేటు అని ఆనాడే చెప్పారన్నారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రతి అంశాన్ని మతం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తుందన్నారు. దోపిడి పై, పీడనపై పోరు సల్పడమే సుందరయ్యకు నిజమైన నివాళి అన్నారు. సుందరయ్య స్ఫూర్తితో జిల్లాలో బలమైన వర్గ పోరాటాలు నిర్వహిస్తామన్నారు. సుందరయ్య నిరంతరం పేదల పక్షపాతిగా తన జీవితాన్ని త్యాగం చేశారని నేటి సమాజంలో ఎదురవుతున్న ప్రజా సమస్యలపై పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు హరిశర్మ, ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, రామకృష్ణ, మధురవాణి, భాగ్యమ్మ, పార్వతి, రెడ్డి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# దళిత ద్రోహి జగన్ మోహన్ రెడ్డి

**బద్వేలు, మే 19, ప్రభాతవార్త**
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దళిత ద్రోహి అని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, లు తీవ్రంగా విమర్శించారు. అన్నమయ్య జిల్లాలో దళిత అధికారిపై జరిగిన దాడి, ఎంపీడీవో జవహర్ బాబుపై జరిగిన ఘటనలు ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చే చర్యలని వారు ఖండించారు. మంగళవారం బద్వేల్ టిడిపి కార్యాయాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దళితులపై దాడులు, దౌర్జన్యాలు, వివక్ష ఘటనలు విపరీతంగా పెరిగాయని ."నా ఎస్సీలు, నా ఎస్టీలు" అంటూ దళితులను నమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి, చివరకు వారి హక్కులను కాలరాస్తూ దళిత ద్రోహిగా వ్యవహరించారని మండిపడ్డారు. జగన్ పాలనలో 200 మందికి పైగా దళితులు దారుణ హత్యలకు గురయ్యారని, దళిత డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం వంటి ఘటనలు ఆ ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనమని పేర్కొన్నారు. దళితులపై దాడులు, దౌర్జన్యాలు విపరీతంగా పెరిగాయని కేంద్రం కూడా రాజ్యసభలో వివరించిన విషయాన్ని గుర్తు చేశారు. టీడీపీ పాలనలో 8,211 దాడులు నమోదైతే, వైసీపీ పాలనలో 56,981 దాడులు జరిగినట్లు గణాంకాలు సూచిస్తున్నాయని తెలిపారు. అలాగే 2014-19 కాలంతో పోలిస్తే వైసీపీ హయాంలో దళితులపై దాడులు 10 రెట్లు పెరిగాయని ఆరోపించారు. జగన్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.27,000 కోట్లు, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.5,000 కోట్లు సహా మొత్తం రూ.33 వేల కోట్లను దారి మళ్లించి దళితులకు తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. దళితుల రక్షణ, వారి హక్కుల పరిరక్షణ కోసం తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రోశన్న తదితరులు పాల్గొన్నారు.



## చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థకు 15 కేజీలు పాత్ర వితరణ



**మదనపల్లి, మే 19, ప్రభాతవార్త:**
మదనపల్లి దేవత నగర్ లోని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థను ఒకప్పుడు మదనపల్లి డ్రగ్ ఇన్స్పెక్టర్గా ఉంటూ ప్రస్తుతం అనంతపురం డ్రగ్ ఇన్స్పెక్టర్గా ఉన్న కేశవ రెడ్డి గారి సలహా మేరకు సందర్శించిన శ్రీ వెంకట సాయి అన్నదాన సేవా ట్రస్ట్ సభ్యులు ప్రెసిడెంట్ పి సుధాకర్ అంజద్ భాషా .ప్రసాద్ శ్రీ కిరణ్ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని చిన్నారులను ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధుల కు భోజనం వండే దానికి అవసరమయ్యే 15 కేజీల వంట పాత్రను చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రటరీ ఏ కవితా రాణి అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్రహ్మణ్యంబాబుకు అందజేశారు.ఈ సందర్భంగా సంస్థ జనరల్ సెక్రటరీ ఏ.కవితా రాణి, అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి సుబ్రహ్మణ్యం బాబు గారు మాట్లాడుతూ డ్రగ్ ఇన్స్పెక్టర్ కేశవరెడ్డి గారు వారి బృందం సంస్థకు చాలా సంవత్సరాలుగా తోడుగా ఉంటూ ఎన్నో సహాయ సహకారాలు అందిస్తూ ఎంతోమందికి సంస్థ గురించి తెలియజేస్తున్నారు. ఇందులో భాగంగా శ్రీ వెంకట సాయి అన్నదాన సేవా ట్రస్ట్ వారికి చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ గురించి వారి సేవల గురించి వివరించి ఈ నాడు సంస్థకు కావలసిన వంట పాత్రను బహుకరించడం చాలా సంతోషంగా ఉన్నదని ఇలాంటి వారి సహాయ సహకారాలు సంస్థకు ఎల్లవేళలా ఉండాలని తెలియజేస్తూ శ్రీ వెంకట సాయి అన్నదాన సేవా ట్రస్ట్ ప్రెసిడెంట్ సుధాకర్‌కు సంస్థ జ్ఞాపికను అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పులివెందుల, మే 19, ప్రభాత వార్త :**
అహోబిలాపురం ఉల్లి మెల్ల రోడ్డు పరిసర ప్రాంతాలలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఫీవర్ (జ్వర) సర్వే, లార్వా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ, వర్షాకాలం, వాతావరణ మార్పుల వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు . అందువల్ల ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటికీ వెళ్లి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా జ్వరం, ఒంటి నొప్పులు వంటి లక్షణాలు ఉంటే వారికి తగిన వైద్య సలహాలు అందించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఇళ్లలోని డ్రమ్ములు, కూలర్లు, పూల కుండీలు, మరియు ట్యాంకులలో నిల్వ ఉన్న నీటిని పరిశీలించారు. దోమల లార్వా గుర్తించి వాటిని నిర్మూలించేందుకు అబేట్ ద్రావణాన్ని పిచికారీ చేశారు. వారానికి ఒకరోజు ఖ్రైడే డేఖి గా పాటించాలని, నిల్వ నీటి పాత్రలను శుభ్రం చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు శేషగిరి నాయక్, చంద్రకళ, అమ్మని, మరియు ఆశా కార్యకర్త ప్రమీల పాల్గొన్నారు.



## వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని కలసిన హరిప్రసాద్ రెడ్డి

**పీలేరు మే 19 ప్రభాతవార్త:**
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలో వారి నివాసంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హరిప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు, పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణ గూర్చి చర్చించారు. పార్టీ క్యాడర్లో నూతన ఉత్తేజాన్ని నింపడం, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం. చేయడం ప్రజలకు అండగా నిలవడం. ప్రభుత్వ వైఫల్యాలు ఎండకట్టడం తదితర అంశాలపై చర్చించారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామనే భరోసా క్షేత్ర స్థాయిలో కల్పించడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

## ఆడబిడ్డల పట్ల సమాన దృష్టి అవసరం



**పులివెందుల, మే 19 ,ప్రభాత వార్త :**
నియోజక వర్గ పరిధిలోని సింహాద్రిపురం మండలంలోని కేవీజీ పల్లి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన బలపనూరు మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో డిప్యూటీ డీఎంహెచ్ వో ఆర్. ప్రసన్నలత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీపీఎన్డీటీ చట్టం, టీనేజ్ ప్రెగ్నెన్సీ, గర్భస్రావాలు, బాల్య వివాహాలు మరియు తగ్గుతున్న లింగ నిష్పత్తిపై ప్రజలకు అవగాహన కల్పించారు. డిప్యూటీ డి ఎం హెచ్ వో ప్రసన్న లత మాట్లాడుతూ చిన్న వయసులో గర్భధారణ అమ్మాయిల ఆరోగ్యానికి తీవ్ర ప్రమాదకరమని తెలిపారు. బాల్య వివాహాలు చట్ట విరుద్ధమేకాకుండా బాలికల విద్య, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. అనవసర గర్భస్రావాలు మహిళల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని హెచ్చరించారు. ఆడబిడ్డల పట్ల సమాన దృష్టి కలిగి ఉండాలని, లింగ నిష్పత్తిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి కుటుంబం పిల్లల విద్య, ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్నేహ ప్రతూష, డిప్యూటీ హెచ్ఈఓ హెప్సిబా, సూపర్వైజర్ ఖలీల్, నగరిగుట్ట సిబ్బంది, బలపనూరు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్

**పులివెందుల,మే19,ప్రభాత వార్త:**
రాష్ట్రంలోనీ ప్రతి కార్యకర్త ,ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్‌ను నిర్వహిస్తున్నట్టు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక జగన్ క్యాంప్ కార్యాలయం నందు ఎంపీ నిర్వహిం చిన ప్రజాదర్బార్ కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రజా దర్బార్ కు చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి పట్టణాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా నాయకులకు కార్యకర్తల సమస్యల విన్న అనంతరం వారితో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా అన్ని విధాల వారిని ఆదుకుంటా ఎవరు అధైర్య పడవద్దు అని అన్నారు. ప్రతి కార్యకర్త సమన్వయం పాటించానీ ప్రతి ఒక్క కార్యకర్త కుటుంబాలకు అండగా వుంటానని ఎంపీ వారికి భరోసా ఇచ్చారు. అనంతరం బ్రహ్మంగారి మఠానికి తరలి వెళ్లారు. ఈ కార్య క్రమంలో పలువురు నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉరి వేసుకుని మహిళా ఆత్మహత్య


ఉరి వేసుకుని మృతి చెందిన లక్ష్మీ మ్మదేవి

**లక్కిరెడ్డిపల్లె: మే 19 ప్రభాతవార్త**
మండలంలోని దిన్నెపాడు గ్రామం కృష్ణాపురంకు చెందిన దిన్నెపాటి లక్ష్మీ మ్మదేవి (50) సోమవారం సాయంకాలం చేను లోని వేప చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు లక్కిరెడ్డిపల్లె ఎస్సై గోల్కొండ శోభ తెలిపారు. పోలీసులు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కృష్ణాపురంకి చెందిన లక్ష్మీ మ్మదేవి భర్తకు ఈ మధ్యకా లంలోనే గుండె సంబంధ వ్యాధి రావడంతో బాధపడుతున్నాడని భర్తతో మాట్లాడు తూ సుమంగళిగా చావాలని భర్తతో విన్నవించగా ఈ విషయం తమాషాగా భావించారు. అయితే సోమవారం మధ్యాహ్నము ఇంటి నుంచి వెళ్లిపోయి ఊరు సమీపంలో వేప చెట్టుకు వేలాడుతూ కనిపించింది విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని శవ పరీక్షల కోసం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శోభ తెలిపారు. మృతురాలు బంధువులు కుమారులు కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగి

## సమాజ పోకడల పట్ల అవగాహన కల్గివుండాలి : రాధ


సదస్సులో ప్రసంగిస్తున్న రాధ

**చౌడేపల్లి, మే 19 ప్రభాతవార్త**
కిషోర బాలికలు సమాజ పోకడలపట్ల అవగాహన కల్గి వుండాలని ఐసిడిఎస్ అధికారిణి రాధ అన్నారు. మంగళవారం మండలంలోని పంచాయతీ కేంద్రం ఆమిని గుంట అంగన్‌వాడీ పరిధిలోని కిషోర బాలికలకు కిషోర వికాసంలో భాగంగా చట్టాలపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫోక్సో, గుడ్‌టచ్‌బ్యాడ్‌టచ్, సమాచార హక్కు చట్టం, బాల్యవివాహాలు వంటి వాటిని గురించి వివరించారు. అనంతరం పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కార్యకర్త కమలమ్మ, కిషోర బాలికలు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి విశేష పూజలు

**బద్వేల్ అర్బన్, మే 19 (ప్రభాతవార్త):**
స్థానిక శ్రీ మహాలక్ష్మి మ్మ గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో జ్యేష్ఠ మాసపు మొదటి మంగళవారాన్ని పురస్క రించుకుని స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చ కులు వీరేశచార్యులు ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మంగళవారం నాటి ఈ ప్రత్యేక పూజల్లో దాతలు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ప్రత్యేక అభిషేక దాతలు శ్రీనివాసులు, సతీమణి విజయలక్ష్మి మ్మ, డాక్టర్ సత్యప్రసాద్, సతీమణి హరిత, వెంకట శివ నారాయణ, వారి సతీమణి ఇందుమతి కుటుంబ సభ్యులు చక్క శివ శంకర్ రెడ్డి, వారి సతీమణి సురేఖ కుటుంబ సభ్యులు స్వామివారి ప్రత్యేక అభిషేక సేవల్లో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ జరి గింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ



## వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ కిషోర్ కుమార్ రెడ్డికి ఘన సన్మానం



**మదనపల్లెక్రైమ్, మే 19 ప్రభాతవార్త.**
వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీగా నూతనంగా నియమితులైన కిషోర్ కుమార్ రెడ్డిని మంగళవారం స్థానిక ఎంపీ కార్యాలయంలో నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ యువతలో పార్టీ బలోపేతానికి, వైఎస్సార్సీపీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కిషోర్ కుమార్ రెడ్డి అంకితభావంతో కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ పెద్దలకు, తంబళ్లపల్లె శాసనసభ్యులకు, రాజంపేట పార్లమెంట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఎల్లప్పుడూ యువతకు అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి.టి.ఎం. సింగిల్ విండో మాజీ డైరెక్టర్ జయచంద్రారెడ్డి, వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి ప్రవీణ్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ సీనియర్ నాయకులు గోపిదిన్నె మల్లికార్జున రెడ్డి, బి.కొత్తకోట కృష్ణారెడ్డి, రాష్ట్ర మేదర సంఘం కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ తాలే సుబ్బు, యువనాయకులు పూర్ణ, మహి, అశోక్ రాయల్, రాజు, దీపక్ తదితరులు పాల్గొని నూతన జాయింట్ సెక్రటరీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుకు ఘన సన్మానం

**కడప కార్పొరేషన్ మే19 ప్రభాతవార్త:**
శ్రీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కడప జిల్లా స్థాయి ప్రశిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, ప్రధాన వక్తగా శిక్షణా శిబిరానికి విచ్చేసిన బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పీవీన్.మాధవ్ ను బీజేవైఎం రాష్ట్ర నాయకులు చాగలమర్రి ఓబులేసు శాలువా కప్పి ఘనంగా సంభదించారు. బీజేపీ కుటుంబ సభ్యులతో కలిసి స్వాగతం పలుకారు. మంగళవారం కడప బీరం శ్రీధర్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్ లో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ ప్రశిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర నాయకులు బాలకృష్ణ యాదవ్, మీరు సుబ్బారెడ్డి తదితరు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# 'స్పెషాలిటీ కాఫీ'ల తయారీలో క్యూ గ్రేడర్‌గా..



చాందిని

'స్పెషాలిటీ కాఫీ'ల తయారీలో క్యూ గ్రేడర్‌గా

**కాఫీ పరిమళం.. ఆ ఘుమఘుమల గురించి తెలిసిందే! ఇంకా కొత్తగా ఏం తెలుసుకుంటాం అంటారా? కాఫీ అనే సబ్జెక్ట్ సముద్రమంత! దాని గురించి ఎంత తెలుసుకున్నా తక్కువే అంటారు 'స్పెషాలిటీ కాఫీ'ల తయారీలో క్యూ గ్రేడర్‌గా రాణిస్తున్న శ్రీరాజాకలిదిండి చాందిని. ఆ కాఫీ గూర్చి తెలుసుకుందాం..**

నా స్వస్థలం పశ్చిమ గోదావరి జిల్లాలోని మొగల్లూరు. నాన్న చంద్రశేఖర్‌రాజు, వ్యవసాయం చేసేవారు. వ్యాపారవేత్త కూడా. అమ్మ లత గృహిణి. చిన్నప్పట్నుంచీ ఏదైనా కొత్తగా ప్రయత్నించు అనేవారు అమ్మానాన్నలు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్‌లో ఇంజినీరింగ్ చేశాక పుణెలో రెండేళ్లు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశా. పెళ్లైన తర్వాత ఎంబిఎ చేయడం కోసం యుకె వెళ్లాను. యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్ నుంచి న్యూవెంచర్ క్రియేషన్‌లో ఎంబిఎ చేశా. కొన్ని క్లాసులు సుదీర్ఘంగా సాగేవి. అలాంటప్పుడు బోర్ కొట్టకుండా మా కాలేజీ ముందుండే ఓ కేఫేకి వెళ్లేదాన్ని. అక్కడ కాఫీ రుచి చాలా ప్రత్యేకంగా ఉండేది. ఆరాతీస్తే అవి స్పెషాలిటీ కాఫీలన్నారు. అంతవరకూ నేను తాగిన ఆర్టిఫిసియల్ ఫ్లేవర్డ్ రుచులకూ, వీటికీ చాలా తేడా ఉంది. ఇవి ఎందుకింత ప్రత్యేకం అని రిసెర్చ్ మొదలుపెట్టా. ది బెస్ట్ కాఫీని నిర్ణయించడంలో 100 పాయింట్లు ఉన్నాయనుకుంటే.. ఈ స్పెషాలిటీ వాటికి 80 కంటే ఎక్కువ పాయింట్లు ఇస్తారు క్యూగ్రేడర్లు. కాఫీ పరిమళం, రుచిని నిర్ణయించే నిపుణులచే క్యూగ్రేడర్లు అంటారు. వైన్, టి రుచులని నిర్ణయించేందుకు సమోలియర్స్ అని ఎలా ఉంటారో, అలా ఈ కాఫీ రుచి కోసం క్యూ గ్రేడర్స్ ఉంటారు. ఇందుకు ప్రత్యేకంగా లైసెన్స్ కూడా ఉంటుంది. ఈ స్పెషాలిటీ వాటిల్లో ఎక్కడా కృత్రిమ రుచులు, చికోరి వంటి వాటిని కలపరు. కాఫీ గింజల ఎంపిక, వివిధ ప్రక్రియల్లో రోస్ట్ చేయడంలోనే ఆ రుచంతా దాగి ఉంటుంది. ముఖ్యంగా ఎత్తైన ప్రదేశాల్లో పండించిన గింజలని మాత్రమే ఇందుకు వాడతారు. మనదేశంలో చిక్‌మగళూరు, కూర్గ్, తమిళనాడు వంటి ప్రాంతాల్లో పండించిన అరాబికా గింజలని ఇందుకు ఎంచుకుంటారు.

బ్రెజిల్, ఇటలీ, లండన్ వంటిచోట్ల తిరిగి నిపుణులని కలిసి ఈ కాఫీల తయారీలో మెలకువలు నేర్చుకున్నా. కొవిడ్ సమయంలో ఇండియాలోనే ఉన్నా. అప్పుడేం చేయాలో తోచేది కాదు. ఆ సమయంలో ఒక కేజీ సామర్థ్యం ఉండేరోస్టింగ్ మెషీన్ కొనుక్కొని సొంతంగా ప్రయోగాలు చేశా. కొంతమంది ఎస్టేట్ యజమానులని కలిసి వాళ్ల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తరవాత.. చుట్టుపక్కల కేఫేలకు వాళ్లు కోరిన రుచుల్లో కాఫీ పొడిని సరఫరా చేయడం మొదలుపెట్టాను. సాధారణంగా నాలా ఇండిపెండెంట్ రోస్టర్‌లు చాలా తక్కువగా ఉంటారు. పెద్ద పెద్ద రెస్టరంట్లూ, సంస్థల్లో అక్కడే మెషీన్లు పెట్టి రోస్ట్ చేస్తూ ఉంటారు. నాకు మాత్రం సొంతంగా పెట్టుకుని రాణించాలనిపించింది. అలా 'ఫస్ట్ క్రాక్ స్పెషాలిటీ రోస్టర్స్' సంస్థను స్థాపించా. కాస్త అనుభవం వచ్చాక.. ఇటలీలోని ఫ్లోరెన్స్‌కి వెళ్లి అక్కడి కాఫీ కోర్సులు నేర్పించే ఎస్‌ప్రెసో అకాడమీ నుంచి ప్రొఫెషనల్ రోస్టర్‌గా సర్టిఫికెట్ అందుకున్నా. ఆ సమయంలో మా పాప చిన్నది. తనని మా అమ్మ దగ్గర వదిలి ఈ పరీక్షలకు హాజరయ్యా. ఆ తరవాత కాఫీ గింజల ఎంపిక కోసం ఎవరిపై ఆధారపడకుండా సొంతంగా గ్రేడింగ్ చేసుకొనేందుకు వీలుగా క్యూ గ్రేడర్‌గా మారాలనుకున్నా. ఇందుకూ శిక్షణ తీసుకున్నా. పరిమళం, రుచి, ఆకారం ఆధారంగా కాఫీ గింజలని ఎంచుకోవడం నేర్పిస్తారు. ఇక కాఫీ రుచి నిర్ణయించడానికి కప్పింగ్ చేయడం అంటారు. ప్రపంచ వ్యాప్తంగా దొరికే కాఫీ పొడులని



సబ్‌స్క్రైబ్ చేసుకుని వాటి రుచి చూసేదాన్ని. ఆ సమయంలో గీషా వంటి ఎన్నో ఖరీదైన కాఫీల గురించి తెలిసింది. కాఫీల్లో వాడే నాణ్యమైన గింజల కోసం దేశమంతా తిరిగాను. ఇప్పుడు కాఫీల గురించి తెలిసింది. కాఫీల్లో వాడే నాణ్యమైన గింజల కోసం దేశమంతా తిరిగాను. ఇప్పుడు చిక్‌మగళూరు రైతులతో కలిసి ఈ గింజల్ని సేకరిస్తున్నా. దేశవ్యాప్తంగా 60 మంది క్యూ గ్రేడర్స్ ఉంటే అందులో నేనొక్కదాన్ని. ప్రస్తుతం ఐదుకేజీల ప్రొబాట్ రోస్టర్‌తో.. ఎస్‌ప్రెసో, సింగిల్ ఎస్టేట్ పోరోవర్స్, కోల్డ్ బ్రూ బ్లెండ్స్ కాఫీలకు అవసరం అయిన కాఫీ పొడులని కేఫేలు, రెస్టరంట్లకు అందిస్తున్నా. స్పెషాలిటీ కాఫీ రంగంలో మాదైన ముద్ర ఉంది. త్వరలో ఈకామర్స్‌లోకి వచ్చి రిటైలర్స్‌కీ చేరువ్వాలనేది నా లక్ష్యం. ◻

# పెద్దమ్మాయికి బాధ్యత ఎక్కువ..



**చిన్నదానికి దెబ్బ తగిలింది, కూడా ఉన్నావుగా.. చూసుకోలేదా.. అంటూ ఇంట్లో పెద్ద పిల్లలను అజమాయిషీ చేస్తారంతా. తీరా చెల్లెలికన్నా పెద్దమ్మాయిది రెండేళ్లు ఎక్కువ ఉంటుంది. అయినా చిన్నవాళ్ల బాధ్యత పెద్దవాళ్లదే అంటారంతా. దీంతోపాటు పుట్టిన క్రమం పిల్లల వ్యక్తిత్వాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తుందంటున్నాయి పలు పరిశోధనలు.**

సంతానంలో పిల్లలు పుట్టే క్రమం వారి స్వభావం, ప్రవర్తనను ప్రభావితం చేస్తాయంటున్నాయి అధ్యయనాలు. అందరికన్నా పెద్దవాళ్లు కుటుంబం లో బాధ్యతగా, నాయకత్వ స్థానంలో ఉంటాయి. తల్లి దండ్రుల ఏకాగ్రత, అడిగిందల్లా పొందడం వంటివన్నీ ముందుగా వీరికే దక్కుతాయి. దీంతో అందరి ప్రేమ దక్కి తాము కూడా స్నేహభావంతో ఉంటారు. తన తర్వాత పుట్టిన పిల్లల బాధ్యత రావడంతో బాధ్యతాయుతంగా మారతారు. తమ్ముడు అల్లరి చేస్తే తప్పు అని చెప్పాలి కదా అనే తల్లిదండ్రుల మాటలతో తనకన్నా చిన్న వారికి తాను రోల్‌మోడల్‌గా ఉండాలనే వ్యక్తిత్వం వస్తుంది.

**మధ్యవాళ్లు..**
తనకన్నా పెద్దవాళ్లు, చిన్నవాళ్లకు మధ్య సతమతుల్యంగా ఉంటారు. తమకంటూఽ గుర్తింపు పొందడానికి కృషి చేస్తూ, నైపుణ్యాలను పెంచుకుంటారు. తమకన్నా పెద్దవారికి, చిన్నవారికి సహకారానినన అందిస్తూ, వాళ్ల మధ్య వచ్చే విభేదాలకు మధ్యవర్తిత్వం వహిస్తారు. ఇక, చివరి పిల్లలు పుట్టే సమయానికి తల్లిదండ్రులకు పెంపకంలో అనుభవం వస్తుంది. ఒత్తిడికి గురికాకుండా పెంచడంవల్ల ఈ పిల్లల్లో ఆందోళన ఉండదట. అందరి ప్రేమ పొంది గారంగా పెరుగుతారు. నిర్లక్ష్యం వైఖరి వస్తుంది. నియమాలు, నిబంధనలు సడలి సాహసోపేతంగా ఉంటారు.

**ఒకే ఒక్కరైతే...** తల్లిదండ్రుల నుంచి ఎక్కువ ప్రేమ దొరుకుతుంది. పోటీ లేకుండా పెరుగుతారు. మనసుకు నచ్చింది చేస్తారు. అమ్మానాన్నతో ఎక్కువ గడుపుతారు. అయితే అనుకున్నది అందకపోతే తీవ్రమైన ఒత్తిడికి గురవుతారు. ఉన్నతవిద్యను అభ్యసించడంలో, సామాజిక నైపుణ్యాలను పెంపొందించుకోవడంలో ముందుంటారట. పిల్లల వరుసక్రమం ప్రకారం కాకుండా, ప్రతి సంతానం వ్యక్తిగత జలాలను పెంపొందించేలా తల్లిదండ్రులు మద్దతు అందించగలిగితే వాళ్ల వ్యక్తిత్వాన్ని సరైన రీతిలో మలచొచ్చు అంటున్నారు నిపుణులు. ◻

# చిన్నారుల మ్యాచింగ్ రెయిన్‌కోట్స్







'వానావానా వల్లప్పా. వాటిట తిరుగు చెల్లప్పా' అంటూ చినుకుల్లో తడుస్తూ.. చిన్నారుల తెగ సంబరపడిపోయే వర్షాకాలం. ఈ సందడితోపాటు పిల్లల్లో ఉత్సాహం నింపడం కోసం రకరకాలుగా వస్తున్న రెయిన్‌కోట్స్ ఇవి. అవేంటో తెలుగుసుకుందాం.



ఒంటినంతా కప్పే మోడల్ మానరతమే కాకుండా రెయిన్‌కోట్ ఇప్పుడు డైనోసార్, ఫైర్‌ఫైటర్ డిజైన్లలో సూట్, గౌను, బ్లేజర్, కాలర్ షర్ట్, పోంఛో, హుడెడ్ జాకెట్ అంటూ, సరికొత్త డిజైన్లలో చిన్నారులను ఆకర్షిసునతన్నాయి. సాధారణ దుస్తుల్లాగే అనిపిస్తూ, పిల్లలను వర్షను చినుకుల్లో తడవకుండా రక్షిస్తాయి. లోపలి దుస్తను పొడిగానూ ఎంచుతాయి. .జత కడుతున్నాయి... చెక్స్ పూల డిజైన్లు పరచుకున్న రెయిన్‌కోట్‌కు మ్యాచింగ్‌గా గొడుగు, బూట్లు కూడా వస్తున్నా

చిన్నారుల మనసుకు నచ్చే కార్టూన్లు, జంతువుల బొమ్మల ప్రింట్స్‌తో రెయిన్‌కోట్, గొడుగు మరింత ఆకర్షణీయంగా ఉంటున్నాయి. అలాగే సాధారణ వర్షాకాలం బూట్లులాంటివి మాత్రమే కాకుండా, నచ్చిన బూట్లకు కవర్స్‌లా తొడుక్కునేలా సౌకరనయంగా జిప్స్‌తో ఉండే కవర్లూ.. వస్తున్నాయి. దీంతో ఖరీదైన బూట్లు పాడవకుండా ఉంటాయి. అంతేకాదు మెకాళ్లపై వరకు వచ్చే ప్లాస్టిక్ సాకునసలాంటివి మార్కెట్‌లో లభ్యమవు తున్నాయి. పలు డిజైన్ల పింట్‌తో వస్తున్న ఇవి ప్యాంటును తడవనివ్వకుండా ఉంచగలవు. ఈ సౌకర్యాలన్నీపిల్లలను వర్షాకాలంలోనూ సరదాగా గడిపేలా చేస్తాయి. ◻










# పదార్థాలు పాడవకుండా..

తీరిక లేని జీవితంలో ఏరోజు కారోజు వెళ్లి.. తాజా కూరగాయలు కొనుక్కోవడం కొంచెం కష్టమైన సంగతి. అందుకు బదులుగా కవర్లలో పెట్టి ఫ్రిజ్‌లో భద్రం చేయడం మామూలే. మరి అవి వారం పదిరోజుల వరకూ తాజాగానే ఉండాలంటే. సిలికాన్ వెజిటబుల్ ఫుడ్ స్టోరేజ్ బ్యాగ్స్ వాడితే సరి.



ఈ జిప్ లాక్ కవర్లు గాలి చొరబడనివ్వవు, మందంగా ఉంటాయి. సీల్ వేసినట్లుగా ఉండి. కాయలు, పండ్లను మరింత తాజాగా ఉంచుతాయి. నాణ్యమైన మెటీరియల్‌తో చేయడం వల్ల మళ్లీ మళ్లీ వాడుకోవచ్చు. ఒకదాని మీద ఒకటి కాకుండా పక్కపక్కన నిలబెట్టొచ్చు. ఈ స్టోరేజ్ కంటెయినర్ ఫ్రీజర్ సంచుల్లో లంచ్‌తో సహా చిరుతిళ్లు, పానీయాలను కూడా భద్రం చేసేయొచ్చు. వీటిల్లో ఉంచిన పదార్థాల్ని మరో పాత్రలోకి తీయ కుండా.. తిన్నగా కవర్‌తోనే అవెన్‌లో వేడిచేయొచ్చు. ఫ్రిజ్‌లో ఎక్కువ స్థలం ఆక్రమించదు, డిష్‌వాషర్‌తో శుభ్రం చేయడమూ తేలికే. నాణ్యమైన సిలికాన్ కనుక పదార్థాల రుచి తగ్గదు, విషతుల్యం కాదు. ◻

## చెలి చిట్కా

.జీల కర్రను దొరగా వేయించి మెత్తగా చూర్ణంచేసి 2 గ్రాముల మోతాదుతో కొద్దిగా నెయ్యికలిపి రోజూ రెండుసార్లు సేవిస్తే బాలింతలకు పాలు వృద్ధి చెందుతాయి. ◻

# విడాకులు తీసుకుంటే తప్పు లేదు..



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న: యూనివర్సిటీలో గోల్డ్‌మెడల్ సాధించిన మా అమ్మాయి పెళ్లి విషయంలో ఫెయిల్ అయ్యింది. చిన్నప్పటి నుంచి చాలా చురుగ్గా ఉండేది. ఇప్పుడు బతుకుమీద విరక్తితో జీవశ్చవంలా ఉంది. ఎంఎస్సీ కెమిస్ట్రీలో యూనివర్సిటీలో టాపర్‌గా నిలిచింది. పిహెచ్‌డి చేయాలనుకుంటున్న దశలో ఒక పెద్ద కంపెనీలో ఉద్యోగం వచ్చింది. ఇంతలో మా దూరపు బంధువుల అబ్బాయి వివరాలు తెలిసాయి. అతను కూడ చదువులో మంచి ర్యాంకులు సాధించారు. ఎంటెక్ చదివి సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా ఉన్నారు. అబ్బాయి చాలా సౌమ్యుడు, ఎవరితోను ఎక్కువ మాట్లాడరు అని చెప్పారు. తన పనిఏదో తాను చేసుకుని పోతాడు తప్ప ఇతరుల విషయాలలో జోక్యం చేసుకోరు అని అన్నారు. పైగా అమ్మాయి నచ్చినం దున కట్నం కూడ అవసరం లేదన్నారు. పెళ్లి కూడా తామే చేసుకుంటామని అన్నారు. అన్ని విధాలా బాగున్నందున పెళ్లి చేశాము. ఇద్దరు బెంగుళూరులోనే కాపురం పెట్టారు. ఏడాదికంతా ఒక పాపకూడ పుట్టింది. అయితే ప్రసవించిన తరువాత నుంచి ఇద్దరి మధ్య గొడవలు ప్రారంభం అయ్యాయి. మా అల్లుడి ప్రవర్తనలో చాల మార్పు కనిపిస్తోంది. భార్యపై లేని పోని అనుమానాలు వ్యక్తం చేయడం ప్రారంభించాడు. ఎప్పుడూ తన గదికే పరిమితం అయ్యారు. తాను చేస్తున్న ఉద్యోగం కూడ మానేశారు. దీంతో మా అమ్మాయికి అనుమానం వచ్చి ఆరాతీస్తే అతను దాదాపు పదేళ్ల నుంచి స్కిజోఫ్రెనియా అనే మానసిక రుగ్మతతో బాధపడు తున్నారని తెలిసింది. సమస్య ఒక మోస్తరుగా ఉన్నందున మందులు వాడుతూ నియంత్రణలో ఉంచుకున్నారు. పెళ్లయిన తరువాత మందులు వాడితే విషయం బయట పడుతుందన్న భావంతో మానేశారు. అప్పుడప్పుడు అతని ప్రవర్తనలో తేడా కనిపించినప్పటికి వ్యక్తిత్వం, పని ఒత్తిడి అని భావించి సరి పెట్టుకున్నది. ఏడాది పాటు మందులు వాడక పోవడం వల్ల రుగ్మత తీవ్రరూపం దాల్చింది. ఈ దశలో మా అమ్మాయి అత్త,మామలను నిలదీసింది. వారు అడ్డదిడ్డంగా వాదించి మా అమ్మాయి వల్లనే అతనికి రుగ్మత ముదిరిందని నిందలు మోపారు. పోతే పోనీయని మా అమ్మాయి సర్దుకుని డాక్టరు (సైకియాట్రిస్టు) వద్దకు వెళదామంటే నిరాకరి స్తున్నారు. గత ఆరుమాసాలుగా వారితో గొడవ పడి, మార్చలేక ఉద్యోగం మానేసి మా ఇంటికి వచ్చే సింది. స్కిజోఫ్రెనియా జీవితకాలం ఉంటుం దని, అతనితో కలిసి ఉండటం కష్టమని భావి స్తోంది. స్నేహి తులు, సన్నిహితుల సలహా ప్రకారం విడాకులు తీసుకోవాలనుకుంటున్నది. దీనిపై మీ అభి ప్రాయం చెప్పండి.

**- ఒక సోదరి, చిత్తూరు.**



జవాబు : అమ్మా మీ అమ్మాయి సమస్య అర్థం అయ్యింది. మీ అల్లుడు స్కిజోఫ్రెనియాతో బాధపడు తున్నారని చెప్పారు. అందులో అనుమానించడం ఒక లక్షణం అయితే పూర్తిగా పరీక్షలు చేయకుండా అతని రుగ్మత తీవ్రతను నిర్ధారించలేము. కాబట్టి మొదట అతన్ని చికిత్సకు ఒప్పించే ప్రయత్నం చేయండి. మీ మాట వినకపోతే మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి. వారు నిపుణుల ద్వారా కౌన్సెలింగ్ చేయించే ప్రయత్నం చేస్తారు. వినకపోతే కేసుపెట్టి కోర్టుకు పంపుతారు. తీవ్రమైన స్కిజోఫ్రెనియా జీవిత కాలం ఉంటుంది. మందులు క్రమం తప్పకుండా వాడుతుంటే కొంత నియంత్రణలో ఉంటుంది. అయినా భార్యగా అతనితో కలిసి ఉండటం కొంత కష్టమే. మన ధర్మం, చట్టాలు ... కలిసి జీవించా లని చెపుతా... అయితే తీవ్రమైన మాన సి...

వ్యథ

# పావ్‌భాజీ మసాలా

వీధుల్లో దొరికే తినుబండారాల్లో చిన్నా పెద్దా అందరికీ నచ్చేస్తుంది పావ్ భాజీ. ఇది ఇంట్లోనే చేసుకోవచ్చు. ఆ మసాలా పొడి గనుక సిద్ధంగా ఉంటే.. ఈ వర్షాకాలం ఎప్పుడంటే అప్పుడు వేడివేడిగా పావ్‌భాజీ తిని ఆనందించవచ్చు. పావ్‌భాజీ మసాలా కోసం.. ధనియాలు-4 టేబుల్ స్పూన్లు, జీలకర్ర- 2 టేబుల్ స్పూన్లు, ఆమ్‌చూర్ పౌడర్, మిరియాలు-టేబుల్ స్పూన్ చొప్పున, సోంపు-ముప్పావు టేబుట్ స్పూన్, కశ్మీరీ ఎండుమిర్చి-8, లవంగాలు-10, యాలకులు-2, ఒక బిర్యానీ ఆకు, రెండు అంగుళాల దాల్చినచెక్క, చెంచా పసుపు సిద్ధంగా ఉంచుకోవాలి. కడాయిలో ధనియాలు, జీలకర్రలను మంచి వాసన వచ్చేదాకా వేయించాలి. వాటిని పళ్లెంలోకి తీసి.. బిర్యానీ ఆకు, దాల్చినచెక్క, మిరియాలు, యాలకులు, లవంగాలు, సోంపులను వేయించాలి. చివర్లో కశ్మీరీ ఎండుమిర్చిని కూడా వేయించాలి. అన్నిటినీ చల్లారనిచ్చి.. ఆమ్‌చూర్ పౌడర్, పసుపు చేర్చి మెత్తడి పొడి చేయాలి. ఇక తినాలనిపించినప్పుడు ఉల్లి, టొమాటో, క్యాప్సికం, బంగాళదుపం, బఠాణీలతో చేసే భాజీలో-పావ్‌భాజీ మసాలా జోడించాలి. పావ్‌లను వెన్నతో వేయించి.. భాజీతో తింటే మస్ట్ మజానే కదా! ◻




# 'శివమ్మతాయి'

**దక్షిణ భారతదేశం** నుండి మహా సమాధి పూర్వం సాయిబాబాను దర్శించిన వారే తక్కువ. అందులో మహిళలు మరీ తక్కువ. 1889 మే 29న మధ్యాహ్నం ఒంటి గంట సమయాన తమిళ దేశంలో కోయంబత్తూరులోని వెల్లకినారు అనే ఊరిలో రాజమ్మ జన్మించింది. ఈమె పెద్దనాన్న ఈ తంగవేలు గౌండర్ సన్యాసం స్వీకరించి, షిరిడీలోని సాయిబాబాను దర్శించారు. సాయిబాబాను తన గ్రామమునకు కూడా తీసుకొని వచ్చారని, రాజమ్మను శ్రీ సాయి దీవించారని చెబుతారు. ఈమెకు వివాహమైంది. కుమారుడు జన్మించాడు. ఆమెకు సాయి బాబాను దర్శించాలనే కోరిక కల్గింది. దానికి భర్త తన అసమతిని తెలియచేయలేదు. కాని, ఒక షరతు పెట్టినాడు. ఇటువంటి షరతులు పెట్టిన మరియొక భక్తుడు లక్ష్మణ్ కృష్ణాజీ నూల్కర్. ఒకటి నబ్రాహ్మణ వంటమనిషి దొరకవలయునని, రెండు చక్కని నాగపూర్ కమలాఫలములు లభించాలని, సాయి సంకల్పించుకున్నాచో కొదవేమున్నది? ఆ రెండు షరతులు వెంటనే నెరవేరినవి. నూల్కర్ సాయిని దర్శించాడు. రాజమ్మ భర్త సుబ్రహ్మణ్యం గౌండర్ 'మన ఇంటిలోని ఏడు పళ్ళు కలిగిన ఆవు ఏడు దినములలో అమ్ముడుపోయినచో, షిరిడీకి వెళదాము అన్నాడు. సాయి కృపవలన అది 4 రోజులలోనే అమ్ముడుపోయినది. ధర కూడ రూ.55 పలికినది. ఈ సాయి లీలా అనుభూతి ఫలితముగా 1908లో 17 సంవత్సరములు రాజమ్మ, భర్త సుబ్రహ్మణ్యం గౌండర్,పసిబిడ్డతో షిరిడీ వెళ్లి సాయిని దర్శించారు. 'అల్లా అచ్చా కరేగా' అనిదీవించి సాయి రాజమ్మను 'నల్లఇరు' (చల్లంగుండు) అని దీవించారు. సాయి వీరితో తమిళములోనే సంభాషించే వారు ఈమె సాయినాథుని అనేక లీలలను కనులారా గాంచినదని తెలియవస్తోంది. సాయిబాబా 6 అడుగులు ఎత్తు, పొడవైన ఏతులు (మోకాళ్ళు దాటినవి) కొనతేలిన ముక్కు కంటిపాపలు నీలముగా మిలమిల మెరయుచుతీక్షణమైన చూపుతో సాయి ఉండెడివారని ఈమె వర్ణించినది. సాయియే ఆమె నామమును శివమ్మతాయి అని మార్చినాడు. పెక్కుమారులు సాయి దర్శనము చేసిన ఈమె అనేక సాయి మందిరములకు ప్రతిష్ఠ చేసినది. స్వయముగా సాయి మందిరమును ఏర్పరుచుకున్న ధన్యజీవి. కర్నాటక, తమిళ రాష్ట్రాల్లో ఎందరికో సాయిని గూర్చి తెలిపిన భక్తురాలు.

**- యం.పి.సాయినాథ్**





ఆధ్యాత్మికం

## ఫైర్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ నిర్వహణ



ప్రొద్దుటూరు అర్బన్ మే 19 ప్రభాతవార్త

స్థానిక కల్యాణ చక్రవర్తి హాస్పిటల్ నందు అగ్ని మాపక సేవాశాఖ అధికారి బసివిరెడ్డి, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విశ్వ విద్యాలయ పాలక మండలి సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మంగళవారం సంయుక్తంగా హోల్మస్ పేటలోని పలు వైద్యశాలల సిబ్బందికి ఫైర్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్‌లో భాగంగా ప్రమాదాలు జరిగినప్పుడు భయపడకుండా తీసుకోవిల్సిన జాగ్రత్తలు,వాటర్ పైప్ లైన్,కార్బన్ డయాక్సైడ్ సిలిండర్ వినియోగం, గ్యాస్ సిలిండర్ ప్రమాదాలకు కారణాలు నివారణోపాయాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హోల్మస్ పేటలోని పలు వైద్యశాలల సిబ్బంది పాల్గొన్నారు.

## రాయవరం పిహెచ్‌సి ఆకస్మిక తనిఖీ



సుండుపల్లె, మే 19, ప్రభాతవార్త:

రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు 19 వతేది మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసారని డాక్టర్ శేఖర్ రెడ్డి డాక్టర్ రుబీన తెలియజేసారు. ఈ సందర్బంగా ఆయన ఆసుపత్రి పరిసరాలు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుచుకోవాలనియు, డాక్టర్స్ ప్రజలకు అందుబాటులో ఉంది వైద్య సేవలు అందించాలనియు, గ్రామాలలో ప్రజలకు ఆరోగ్య సేవలపై అవగాహనా కల్పించాలనియు,గ్రామాల్లో ఫీల్డ్ సిబ్బంది వైద్య సేవలలు అందించాలని చెప్పారు. అనంతరం ల్యాబ్, స్టోర్ రూమ్, వాక్సినేషన్ గది పరిశీలించి రికార్డ్స్ తనిఖీ చేసారు. ఈ కార్యక్రమం లో ఆర్బిఎస్కె ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరీఫ్,సూపర్వైజర్ రాఘవ, డాక్టర్ శేఖర్ రెడ్డి,డాక్టర్ రూబీన, ఏంపిహెచ్ఇఒ వీర నారాయణ ,సూపెర్వైసర్ పార్వతమ్మ, హెల్త్ అసిస్టెంట్ గంగాధర్, సీనియర్ అసిస్టెంట్ రాము, స్టాఫ్ నర్స్ హేమ, అనూష, ఎల్ టి శీను పాల్గొన్నారు.

## ప్రపంచ రక్త పోటు దినోత్సవం సందర్భంగా పోలీసులకు పరీక్షలు



ముద్దనూరు, మే 19 ప్రభాతవార్త:

స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు సిఐ నాగేష్ బాబు ఎస్సై మధుసూదన్ రెడ్డి, సిబ్బందికి ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ కరిష్మా ఆధ్వర్యంలో మంగళవారం నాడు ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా పరీక్షలు నిర్వహించి తగు సూచనలు సలహాలు చేశారు. విధి నిర్వహణలో భాగంగా ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వైద్య సిబ్బంది సి హెచ్ ఓ ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

## సంజీవరెడ్డికి భారతరత్న ప్రధానం చేయాలి



వేంపల్లి మే 19 ప్రభాతవార్త

స్వర్గీయ నీలం సంజీవరెడ్డి 113వ జయంతిని వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ నీలం సంజీవరెడ్డి అసలు సిసలైన స్వాతంత్ర సమరయోధుడు అని, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని నాలుగు సంవత్సరాల పాటు దుర్భర జైలు జీవితాన్ని గడిపారన్నారు. సంజీవరెడ్డి గొప్ప పరిపాలనా దక్షుడు. ఎమ్మెల్యేగా, ఎంపీగా, రాష్ట్ర మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, లోక్సభ స్పీకర్గా, రాష్ట్రపతిగా అనేక పదవులు అలంకరించారు. ఒక్క ప్రధానమంత్రి పదవి తప్ప అన్ని పదవులు అలంకరించారు. ఏ పదవిలో ఉన్నా ఆ పదవికి అలంకారం తెచ్చారు. రాజకీయ నాయకుల్లో శ్రేష్టుడు నీలం సంజీవరెడ్డి. నిక్కమైన నీలం లాంటివాడు నీలం సంజీవరెడ్డి. లోక్సభ స్పీకరు నిష్పాక్షికంగా ఉండాలన్న ఉద్దేశంతో స్పీకర్ అయిన వెంటనే పార్టీకి రాజీనామా చేశారు. భారత రాష్ట్రపతుల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి సంజీవరెడ్డి ఒక్కరే. ఆయన జీవితం ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం. ఇంతవరకు భారత రాష్ట్రపతుల్లో 6 మందికి దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రధానం చేయడం జరిగింది . నీలం సంజీవరెడ్డికి కూడా భారతరత్న ప్రధానం చేయాలని భారత ప్రభుత్వానికి తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తో పిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,బండారు వెంకటేశు, చాకిలేటి వెంకటేశు, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతు శ్రేయస్సు కోసం మరింత కృషి

బద్వేలు అర్బన్ మే 19 : ప్రభాతవార్త :



పండిట్ దీన్ దయాల్ ప్రశిక్షణ కార్యక్రమంలో భాగంగా కడప నగరానికి విచ్చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీ నాగేంద్ర మాధవ్‌ని బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుప్రజ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు అందుతున్న సేవలు, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆమె నాగేంద్ర మాధవ్‌కి వివరించారు. సుప్రజ వివరణపై స్పందించి ఆమె పనితీరును ప్రత్యేకంగా అభినందించారు. చైర్‌పర్సన్‌గా రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశంలో పలువురు బీజేపీ నేతలు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్గ పోరాటాలే సుందరయ్యకి నిజమైన నివాళి

బ్రహ్మంగారిమఠం మే 19 ప్రభాతవార్త

సిపిఎం మొట్టమొదటి జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి బ్రహ్మంగారిమఠం మండలంలోని పోలేరమ్మ నగర్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం గోవిందు, నరసింహులు సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ తాడిత పీడిత వర్గాల ఆశాజ్యోతి సుందరయ్యని అనేక వర్గ పోరాటాలకు రూపకల్పన చేసి దేశంలో కూలీలకు సంఘాన్ని పెట్టిన గొప్ప వ్యక్తి సుందరయ్యని వారు కొనియాడారు. తెలంగాణ రైతాంగ పోరాటం బందరు కాలువ పూర్తి, అంబలి కేంద్రాలు లాంటి అనేక మహత్తర కార్యక్రమాలకు రూపకల్పన చేసిన వ్యక్తి సుందరయ్యని వారన్నారు. ఉత్తమ పార్లమెంటరీగా ప్రజా ప్రతినిధిగా ఆయన సేవలు చిరస్మరణీయ నియమాని వారు కొనియాడారు. సుందరయ్య వేసిన బాటలో నేడు మార్క్సిస్టు పార్టీ ప్రయత్నిస్తోందని, భావితరాల భవిష్యత్ కోసం నిస్వార్ధంగా పనిచేస్తుందని వారు తెలిపారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరు సల్పాలని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల మీద భారాలు అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఒక చేత్తో ఇస్తూ మరొక చేత్తో రెండింతలు లాకుంటుందని, ఈ నేపథ్యంలో అన్ని వర్గాల ప్రజలు నిరాశ నిస్పృహ ఉన్నారని అనేక వర్గాల ప్రజలను ఐక్యం చేసి పోరాటాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడకొదటమే సుందరయ్యకి మనం ఇచ్చే ఘన నివాళి అని రాబోయే రోజుల్లో మరిన్ని ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు ప్రభుత్వాలు అవలంబించ ఉన్నాయని, దీని కోసం ప్రజలను సన్నద్ధం చేసే బాధ్యత మార్క్సిస్ట్ పార్టీపై ఉందని దీనికి సీపీఎం శ్రేణులు సిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాగరాజు, బుజ్జి, నారాయణమ్మ, గంగమ్మ, కులయమ్మ, నాగరాజమ్మ, కాలనీవాసులు పాల్గొన్నారు.



సీఎం దృష్టికి

# స్వర్ణకారుల సమస్యలను తీసుకెళ్తా

రాష్ట్ర షేక్ డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ విఎస్ ముక్తియార్

ప్రొద్దుటూరు మే 19 ప్రభాతవార్త

ప్రొద్దుటూరులో నివసించే స్వర్ణకారుల సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి వారి జీవన విధానానికి ఎలాంటి నష్టం లేకుండా ఉండేందుకు కృషి చేస్తానని రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ విఎస్ ముక్తియార్ హామీ ఇచ్చారు. ఇటీవల దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఒక సంవత్సరం పాటు బంగారు కొనుగోలు ప్రజలు ఆపేయాలన్న వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం రాష్ట్ర స్వర్ణకారుల సంఘం పిలుపు మేరకు ప్రొద్దుటూరులో దుకాణాలను మూసివేసి నిరసన వ్యక్తం చేస్తూ బందు పాటించారు. ఈ సందర్భంగా స్వర్ణకారులు నల్ల బ్యాడ్జీలతో ర్యాలీగా వెళ్లి రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ విఎస్ ముక్తియార్, స్థానిక తహసిల్దార్లను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వి ఎస్ ముక్తియార్ మాట్లాడుతూ ఇజ్రాయిల్ ఇరాన్ యుద్ధం వల్ల ప్రపంచమంతా నెలకొన్న అరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంవత్సరం పాటు బంగారం అనవసరంగా కొనుగోలు చేయవద్దన్న ప్రకటనకు నిరసనగా ది ప్రొద్దుటూరు స్వర్ణకార సంఘం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. ఈ సందర్భంగా తనకు సమర్పించిన వినతి పత్రాన్ని పరిశీలించిన ఆయన స్వర్ణకారుల సమస్యలను ప్రభుత్వం మరియు సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి వారికి సరైన పరిష్కారం లభించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ప్రొద్దుటూరులో అనేక ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన స్వర్ణకారులు ప్రొద్దుటూరులో స్థిరపడి బంగారు పని చేస్తున్నారని దానివల్ల స్థానిక స్వర్ణకారులకు పని దొరకడం లేదన్న విషయాన్ని కూడా దృష్టిలో ఉంచుకొని ఒక పరిష్కార మార్గాన్ని సూచిస్తామని తెలిపారు. గత కరోనా మహమ్మారి దాపురించిన సమయంలో స్వర్ణకారుల ఆర్థిక పరిస్థితి ఎంతో దయనీయంగా మారిందని ప్రస్తుత పరిస్థితులు మరింతగా ఇష్టంగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం చూసేలా ప్రభుత్వంతో చర్చిస్తానని ఆయన భరోసా కల్పించారు. ముందుగా ది ప్రొద్దుటూరు స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు ఇలియాస్ మాట్లాడుతూ స్వర్ణకారుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని పనులు లేక కొంతమంది ఆటోలు నడుపుకుంటున్నారని అలాగే పండ్లు కూరగాయలు అమ్ముకుంటున్నారని తెలిపారు. స్వర్ణకారుల దీవెన విధానానికి నష్టం చేకూర్చేలా ప్రధాని వ్యాఖ్యలు ఉన్నాయని తక్షణమే అవి విరమించుకొని తమకు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం సెక్రటరీ వీరయ్య మరియు పెద్ద ఎత్తున సభ్యులు స్వర్ణకారులు పాల్గొన్నారు.




# గ్రామపంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించిన డీఎల్పిఓ

ముద్దనూరు, మే 19 ప్రభాతవార్త:

స్థానిక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జమ్మలమడుగు డిఎల్పిఒ నూర్జహాన్ మంగళవారం నాడు పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. పంచాయతీ ఈవో లక్ష్మీనరసింహులను ప్రొద్దుటూరు ఈవో గా అదనపు బాధ్యతలు ఇవ్వడంతో ఈవో లక్ష్మీ నరసింహులు ముద్దనూరు పంచాయతీకి రావడమే లేదని ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని డిఎల్పిఒ దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యను ఉన్నతాధికారులకు నివేదిస్తామని పేర్కొన్నారు. త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని తెలిపారు. అనంతరం డిఎన్ పల్లె గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి పరిశోధన సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





# గ్రామపంచాయతీ నిరక్ష్యాల్లకు నిండిన మురికికాలువలు

వేంపల్లె మే 19 ప్రభాతవార్త

పట్టణ పరిధిలోని ప్రతి ఒక్క నీటి వాలుగుంత మురికి గుంతలగా మారిందని మురికి కాలువలు ఐతే మట్టి గడ్డలా మారాయని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ మరియు పులివెందుల నియోజకవర్గం ఇంచార్జి రహంతుల్లా అసహనం వ్యక్తం చేశారు. స్థానిక 12వ వార్డులో కాలువలు ఎండి పోయి మట్టి గడ్డను తలపిస్తుందనీ దాదాపు 25 రోజులు 30 రోజుల నుంచి కాల్వ పరిశుభ్రత కోసం సిబ్బందితోపాటు పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీఓ లను డీపీవో లను కూడా తెలియజేసినప్పటికీ పరిశుభ్రత చేయలేకపోవడం తాగునీటి వాలు గుంతలలో చెత్తాచెదారం పేరుకుపోయి, వాలు గుంతల లీకు కావడం ఆనీళ్లు రోడ్లమీద ప్రవహిస్తున్న కూడా పట్టించుకోకపోవడం అధికారుల నిరక్ష్యప్ల దుర్మార్గపుచర్య కాదా అంటూ రహంతుల్లా ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు మా నాయకుడు గొప్ప అంటే మా గొప్ప అంటూ నాయకుల భజనలు ఎక్కువయ్యాయి గాని ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడంలో అటుకూటమిపాలకులు ఇటు వైసిపిపార్టీ నాయకులు అన్ని విధాలుగా విఫలం చెందారని, ఈ తప్పిదలను గ్రహించి తాగునిటీ వాలు గుంతలు మ్రురికి కాలువల శుభ్రపరచాలని అధికాలను డిమాండ్ చేస్తున్నాం అనీ రహమతుల్లా అన్నారు. ప్రజలు కూడా ఎన్నికల సమయంలో డబ్బులకు ప్రభావితం కాకుండా 5ఏళ్లు మనకు సేవా చేసే సేవకుడిని ఎన్నుకోవాలి కాని డబ్బులతో మన 5 ఎల్లా భవిష్యత్ హక్కులను కొన్నేవాడిని కాదని ప్రజలకు రహమతుల్లా సూచించారు. ఈ కార్యక్రమంలో 12 వార్డు ప్రజలు మహిళ్ళతోపాటు ఆప్ మండల సభ్యులు ఎస్ఎండి గౌస్. తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలపై అవగాహన



దువ్వూరు, మే 19, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎర్రబల్లె అంగన్వాడి కేంద్రంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో సీడీపీఓ సయ్యద్ ముంతాజ్ బేగం మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి కేంద్రాలలో కిశోర వికాసం వేసవి శిబిరాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా మంగళ, శుక్రవారాల్లో ఈ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటిని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుపుతున్నామని 11 నుండి 18 సంవత్సరాల కిశోర బాలికలకు ఆరోగ్య, విద్యా చట్టాలు, ఆర్థిక నిర్వహణ, వ్యాయామం, డ్రగ్స్ నియంత్రణ, స్మార్ట్ ఫోన్ వినియోగము పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలను అరికట్టేందుకు వీటిపై ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్నామన్నారు. బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలను గురించి వివరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఓబులమ్మ, శైలజలు పాల్గొన్నారు.

## ఐదేళ్లు బాదుడు.. ఇప్పుడు ధర్నాల డ్రామా

వైసీపీ తీరుపై ఎద్దుల విజయసాగర్ విమర్శలు

నందలూరు, మే 19 ప్రభాతవార్త :



పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహిస్తున్న ధర్నాలు ప్రజలను మభ్యపెట్టే రాజకీయ డ్రామాలేనని రాజంపేట అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎద్దుల విజయసాగర్ విమర్శించారు. మంగళవారం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఇంధన ధరల భారం ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రోడ్డు సెస్, వ్యాట్ పేర్లతో పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా పెంచి సామాన్య ప్రజలపై తీవ్ర భారం మోపారని ఆరోపించారు. 2024కు ముందు ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధిక ఇంధన ధరలు నమోదయ్యాయని పేర్కొన్నారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా స్వల్పంగా ధరలు పెంచిన అంశాన్ని పట్టుకుని వైసీపీ నాయకులు రోడ్లెక్కి నిరసనలు చేపట్టడం రాజకీయ కపట నాటకమని విజయసాగర్ వ్యాఖ్యానించారు. ఆనాడు ప్రజల జేబులు ఖాళీ చేసిన వారు ఇప్పుడు ధర్నాలు చేయడం హాస్యాస్పదమని విమర్శించారు.

## టీబిని ప్రారంభ దశలోనే నివారించవచ్చు




యర్రగుంట్ల మే 19, ప్రభాతవార్త:

మండల పరిధిలోగల చిలంకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం టీబీ నిర్ధారణ పరీక్షలు, టీబీ ముక్తి భారత్‌లో భాగంగా హ్యాండ్ శ్రీబ్బు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారి సేచరి తరెడ్డి, డాక్టర్ గణేశ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఎవరికైనా టీబీ లక్షణాలు ఉన్నట్లు అనిపిస్తే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తగిన మందులను తీసుకోవడం ద్వారా వ్యాధిని నివారించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో నాగ మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహనాలు పార్కింగ్ చేయాలి

ప్రొద్దుటూరు క్రైం, మే 19, ప్రభాతవార్త:

ట్రాఫిక్ నియంత్రణ చర్యల్లో భాగంగా మంగళవారం ట్రాఫిక్ సీఐ సురేష్, మున్సిపల్ డీఈ రాజేష్‌ల ఆధ్వర్యంలో శివాలయం వీధిలోని రాజసింహ హోటల్ పరిసర ప్రాంతాల్లో రోడ్లపై ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించేలా పెట్టిన దుకాణాలను పరిశీలించారు. మద్యం దుకాణం ముందు ప్రధాన రోడ్డుపైకి వాహనాలు నిలుపుదలపై మద్యం దుకాణ సిబ్బందితో సీఐ, డీఈలు మాట్లాడారు. పార్కింగ్ స్థలాలకు ఉపయోగపడే ప్రాంతంలో టెంకాయల దుకాణాలు, ఇతర వ్యాపారాలను 4 రోజుల్లో తొలగించాలని అధికారులు తెలిపారు.



# ప్రొద్దుటూరు వాసికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి నేషనల్ రికార్డు లో స్థానం

ప్రొద్దుటూరు అర్బన్ మే 19 ప్రభాతవార్త

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నేషనల్ రికార్డు సాధించి, చరిత్రలో తనకంటూ ఒక పేజీని సుస్థిరం చేసుకున్న రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర రెడ్డి అభినందనీయులని ఏ. ఎస్.పి విభూ కృష్ణ ఐపీఎస్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రొద్దుటూరు లోని గ్రేడ్ వన్ శాఖా గ్రంథాలయంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి కి నేషనల్ రికార్డు ధ్రువీకరణ పత్రము బంగారు పతకము బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఎస్పి. విభూ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి భిన్న రకాల పుస్తకాలు చదివి ఇష్టమైన రంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచే పౌరులుగా తయారు కావాలని మీకు అటువంటి గొప్ప అవకాశాన్ని కల్పించి నేడు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నేషనల్ రికార్డు నమోదు చేసుకున్న చరిత్రలో తనకంటూ ఒక పేజీని సగౌరవంగా దక్కించుకున్న రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర రెడ్డి అభినందనీయులని పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాను ప్రకాష్ మాట్లాడుతూ విశిష్ట సేవలు ద్వారా సమాజ హితం కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న గవెరెను స్ఫూర్తిదాయకంగా తీసుకుని భవిష్యత్తులో ఇంకా ఎక్కువ సంఖ్యలో గ్రంథాలయాలకు శాశ్వత సభ్యులుగా విద్యార్థులను చేర్చే కార్యక్రమాన్ని చేయుటకు కృషి చేస్తామని నేషనల్ రికార్డ్ సాధించిన వెంకటేశ్వర రెడ్డి ని అభినందించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రభు కుమార్ మాట్లాడుతూ విభిన్న రంగాలలో విశిష్ట సేవలు చేస్తూ ఒకేరోజు ఒకే సమయంలో 1111 మంది విద్యార్థులను ఒకే గ్రంథాలయంలో శాశ్వత సభ్యులుగా చేర్పించడం సామాన్య విషయం కాదని అటువంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన వెంకటేశ్వర రెడ్డి కృషికి తగిన ఫలితం తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి నేషనల్ రికార్డ్ నమోదు అని అభిప్రాయపడ్డారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డీ.కే. చదువుల బాబు మాట్లాడుతూ వెంకటేశ్వర రెడ్డి విద్యా రంగంలోనూ, ఆధ్యాత్మిక రంగంలోనూ, సామాజిక రంగాలలో చేసిన సేవలను సాధించిన ప్రగతిని కొనియాడారు. నేషనల్ రికార్డు నమోదు సాధించడం వెనుక వెంకటేశ్వర రెడ్డి చేసిన కృషిని,ఆత్మవిశ్వాసాన్ని వృత్తి ప్రవృత్తి పట్ల తనకున్న చిత్తశుద్ధి నిబద్ధతను చదువుల బాబు ప్రశంసించారు. 1111 మంది విద్యార్థులను ఒకేరోజు శాశ్వత సభ్యులుగా చేర్చిన సందర్భాన్ని ప్రపంచ చరిత్రలోనే వినలేదు చూడలేదని ఇంతటి మహోన్నత కార్యక్రమాన్ని నిర్వహించి నేషనల్ రికార్డు సాధించిన వెంకటేశ్వర రెడ్డికి అభినందనలు తెలిపారు. లెక్కల వారి పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు మాట్లాడుతూ వెంకటేశ్వర రెడ్డి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించే విషయంలో గాని, పాఠశాల వాతావరణం ఆహ్లాదకరంగా ఉండాలని జీవవైవిద్యాన్ని కల్పించే విషయంలో గాని,అటు పాఠశాల సిబ్బంది విద్యార్థులతో మెలిగే తీరుగాని ఆచరణీయమని మా పాఠశాల ఉపాధ్యాయుడిగా నేషనల్ రికార్డు సాధించిన సందర్భంగా సగర్వంగా ఆయన కృషిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. గజ్జల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ తన ఈ ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ తెలుగు బుక్ ఆఫ్ రికార్డు వారిచే నేషనల్ రికార్డు నమోదు విజయం సహకరించిన ప్రతి ఒక్కరిది గా విశ్వసిస్తున్నానని తన బాధ్యత మరింత పెరిగినదని సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ అమీరుద్దీన్, గ్రంథాలయ అధికారిని తిరుపతమ్మ, న్యూవే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరు వెంకటసుబ్బారెడ్డి, కసెట్టి పాఠశాల ఉపాధ్యాయుడు దొంతు మురళీకృష్ణ, మూల లక్ష్మీదేవి,గజ్జల శ్రీవాణి, పాలగిరి కేశవరెడ్డి, ఎడవల్లి రమణయ్య, యశ్వంత్ ,రిటైర్డ్ ఎస్సై కేపిబి వెంకటరెడ్డి, రోటరీ క్లబ్ ట్రెజరర్ దొంతు బాలాజీ ,ప్రతాప్ రెడ్డి, జీవీ కమల బాంధవ రెడ్డి, చాడ మునిశేఖర్ రెడ్డి, చిట్టెం రమేష్ ,దేవానందం, పాతకోట నరసింహారెడ్డి, టీ వెంకటస్వామి, ఆర్. వి. సుబ్బారావు, సురేష్ నాగెళ్ల, విజయ్, మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

